13-7-57

సంపుటము 11 సంచిక 175

Regd H. 45 Estd 1925

గోలకొండపత్రిక

హైదరాబాద్ శనివారం 13-7-1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయా పైసలు

నెహ్రూకు ఖార్టూంలో అఖండస్వాగతం

ఖార్టూం, జులై 12

కైరోనుండి నేడక్కడికి వచ్చిన భారతప్రధానినెహ్రూకు వేలాది ప్రజలు ఘనస్వాగతమిచ్చారు విమానాశ్రయంనుండి రాజధానికి వెళ్ళే రోడ్డు కిరువైపులా ప్రజలు బారులుతీరి నిలబడి నెహ్రూ వెడుతుండగా హర్షధ్వానాలు చేశారు అబీమిఘానిస్ ఖటమా వర్గానికి చెందినవారు ముందుగా అక్కడ చేరారు వారు పెద్దపెద్ద స్వాగత బోర్డు ను పట్టుకొని సంగీత వాద్యాలతో నెహ్రూకు స్వాగతమిచ్చారు వారిలో చాలమంది అనేకమైళ్ళ దూరంనుండి వచ్చారు రాష్ట్రీయ కేంద్రాల నుండి సుమారు 500 మంది వ్యాపారులుకూడ వచ్చారు సూడాన్ ప్రధాని తదితర ప్రభుత్వాధికారులు విమానాశ్రయంలో నెహ్రూకు స్వాగతమిచ్చిన వారిలో గలరు

ప్రాథమిక దశవరకూ పాఠ్యగ్రంథాల ప్రచురణ జాతీయీకరణ

ఒకే విధమైన ప్రమాణమును సాధించి చౌక ధరలకు పుస్తకాల్ని సరఫరా చేయడానికి

ప్రభుత్వ చర్య

శాసనసభలో విద్యాశాఖ డిమాండ్లను ప్రతిపాదిస్తూ విద్యామంత్రి ప్రసంగం

హైదరాబాద్ జులై 12

విద్యామంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభి రామారావు నేడు రాష్ట్ర శాసనసభలో విద్యాశాఖకు రు 11 22 కోట్ల బడ్జెటు డిమాండ్లను ప్రతిపాదిస్తూ ప్రాథమిక దశవరకూ పాఠ్యపుస్తకాల ప్రచురణను ప్రభుత్వం చేపట్టగోరుతున్నదని ప్రకటించారు, వచ్చే సంవత్సరంనుండి బహుశా ఈ ప్రతిపాదన జరగవచ్చునని మంత్రి సూచించారు, పాఠ్యపమాణాలను ఏకీకృతం చేయడానికీ, చౌక ధరలలో పిల్లలకు పుస్తకాల్ని సరఫరా చేయడానికీ ఇది చాల తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలలన్నిటినీ తీసుకోవడం ప్రభుత్వ సంకల్పమనీ, ఉస్మానియా విశ్వవిద్యాలయ చార్టరును మార్చుతూ ఒక శాసనం చేయబడగలదనీ కూడ మంత్రి ప్రకటించారు సంగీత నాటక పరిషత్తు సాహిత్య అకాడెమీల రాష్ట్ర శాఖల్ని ఈ సంవత్సరం స్థాపించి సాహిత్యం, కళ, సంస్కృతుల అభివృద్ధికి దోహదం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినదని మంత్రి అన్నారు

రాష్ట్ర పునర్నిర్మాణం ప్రభావం విద్యాశాఖ మీద పడింది

విద్యామంత్రి తన ప్రసంగంలో ఇంకా ఇలా పేర్కొన్నారు విద్యా వ్యవహారాల పద్దుక్రింద బడ్జెట్ డిమాండును సభలో ప్రతిపాదిస్తున్నాను పూర్వ హైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రరాష్ట్రములో విలీనంచేసి విస్తృత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకావడంతో కలిగిన రాష్ట్రపునర్నిర్మాణ సమస్యలు విద్యారంగంమీద కూడా తమ ప్రభావాన్ని ప్రసరింపజేసినవి ఆంధ్ర, తెలంగాణా ఉభయ ప్రాంతాలలోనూ, ప్రాథమిక మాధ్యమిక విశ్వవిద్యాలయ, దశలలో అమల్లోగల వివిధ పరిపాలనావ్యవస్థల రీతులను ఇతర విధానాలను సమన్వయపరచడానికి ఉద్దేశించిన చర్యలు తీసుకోవడం అప్పుడే ప్రారంభమైంది ప్రస్తుతం అమల్లోవున్న వివిధ విద్యా విధానాలను తగురీతిగా సంస్కరించి మెరుగులు దిద్దడానికై అఖిల భారతస్థాయిలో ప్రయత్నాలుజరుగుతున్నవి యీ సందర్భంలో భారత ప్రభుత్వం అనేక కమిటీలను కమిషన్లను నియమించింది ఈ సమస్యను పరిష్కరించే విధానాలను గురించి దేశంలోని ప్రముఖ విద్యావేత్తలు తమ అమూల్యాభిప్రాయాలను వెలిబుచ్చారుకూడా వారి సలహాలలో కొన్ని అప్పుడే ఆచరణలోకి వచ్చినవి మరికొన్ని పరిశీలింపబడుతున్నవి కాగా ఇప్పుడు మన రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్య కేవలం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఒకేవిధమైన విద్యా వ్యవస్థను రూపొందించుకొనడం మాత్రమేకాదు అఖిల భారత స్థాయిలోగల విద్యా ప్రమాణాలనుఅందుకోవడం, ఆవిద్యా విధానాలతో సమన్వయం సాధించడంకూడా ప్రస్తుతం మనం పరిష్కరించుకోవలసిన ప్రధాన సమస్యలలో ఒకటి సాధ్యమైనంత త్వరితగతిలో యీ సమస్యలను పరిష్కరించుకునేందుకై నిరంతర ప్రయత్నాలు జరుగుతూనేవున్నవి అయినా విద్యారంగంలో ఒక నిర్దిష్ట పద్ధతిని రూపొందించుకొని స్తిమితపడటానికి కొంత ఆలస్యంజరుగకతప్పదు ఎప్పటికప్పుడు ఉద్భవిస్తున్న క్రొత్త పరిస్థితులకు అనుగుణంగా అభిప్రాయాలు ఎల్లప్పుడూ మారుతూనేఉంటవి వాటికి అనుగుణంగా నూతనవిధానాలను రూపొందించుకొనడానికి కొంతకాలం పట్టవచ్చు భారతదేశం వివిధ రంగాలలో అప్రతిహతంగా పురోగమిస్తున్న యీ తరుణంలో ఆయా రంగాలలో సాంకేతిక విద్యా యోగ్యతలు కలిగిన నిపుణులు మనకు చాలా మంది అవసరం అటువంటి నిపుణుల సిబ్బందిని సమకూర్చుకునే కృషిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగుచర్యలు తీసుకుంటున్నవి మనజాతి పురోగమనంలో ఏదశలోనైనా సరే విద్యావిషయాలు అత్యంత ప్రముఖ స్థానాన్ని వహించగలవనటంలో సందేహంలేదు మనకు వున్న ఆర్థిక వసతులు చాలా స్వల్పమే అయినప్పటికీ ఉన్నంతలో మన బడ్జెటులో అవకాశం కల్పించబడిన మొత్తం ఖర్చులో అయిదవవంతు విద్యావిషయాలకు కేటాయించబడడం నిజంగా మనకు గర్వకారణం

విద్యాశాఖకు కేటాయింపు

1957–58 బడ్జెట్ అంచనాలలో విద్యావిషయాల ఖర్చుక్రింద రూపాయలు 11,22,72 000 కేటాయించబడిన విషయం సభ్యులు గమనించేవుంటారు 1956-57 లో కేటాయింపు రూపాయలు 9 26,00,000 మాత్రమే అంటే ఇప్పుడు రు 1,96,00 000లు అదనంగా కేటాయించ బడింది

మనరాష్ట్రంలోని విద్యావిషయాలు వివిధ దశలలో అంటే ప్రాథమిక సెకండరీ, యూనివర్సిటీ స్థాయిలలో ఏ పరిస్థితులలో వున్నవో వివరముగా ప్రస్తావిస్తాను

ప్రాథమిక విద్య

రాష్ట్రమంతటా ఒకేవిధంగా సమర్థమైన ప్రాథమిక విద్యా విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది ప్రాథమిక విద్యా సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో, ఎయిడెడ్ పాఠశాలలన్నింటినీ స్వాధీనపరచుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయుల వేతనాలను జిల్లా బోర్డు పాఠశాలల స్థాయికి హెచ్చించాలనే అభిలాష కూడా యీ నిర్ణయానికి దోహదంచేసింది నెల్లూరు జిల్లాలో ఆవిధంగాఎయిడెడ్ పాఠశాలలు వశపర్చుకోబడినవి ఈ సంవత్సరం మరికొన్ని జిల్లాలకుయీ పథకం వర్తింపజేసే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది

ఉపాధ్యాయులకు సహాయం చేయాలన్నా వీలుకావడంలేదు

ఇటీవలనే ప్రాథమికోపాధ్యాయుల జీతాలలో నెలకు ఆరురూపాయల వంతున కరువుభత్యం పెంచడం జరిగింది యీ హెచ్చింపు చాలినంతగా లేదని నేనూ అభిప్రాయపడుతూనే వున్నాను కాని ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతకంటె చేయదగింది ఏమీలేదు ఈసమస్యకు సంబంధించిన పరిస్థితులను గురించి ఆర్థిక కమిషన్‌వారికి కూడా నివేదించాము ప్రాథమికోపాధ్యాయుల జీతాల హెచ్చింపు సందర్భంలో ఎంతో చేద్దామని అభిలాష ఆదుర్దా వున్నప్పటికీ, దురదృష్టశాత్తు ఏదైనా తక్షణ సహాయంచేద్దామంటే, మన రాష్ట్రం ఆర్థికంగా ప్రస్తుతం అత్యంత క్లిష్టపరిస్థితుల్లో వున్నందున సాధ్యం కావడంలేదు

ప్రాథమిక పాఠశాలల సంఖ్య

ప్రథమ పంచవర్ష ప్రణాళిక చివరి కాలానికి తెలంగాణాలో సుమారు 7 వేల ప్రాథమిక పాఠశాలలు వున్నవి వాటిలో 5 04,285 మంది ప్రాథమిక విద్యార్థులు చదువుకుంటున్నారు ఇందులో 116 ప్రాథమిక పాఠశాలలు జూనియర్ బేసిక్ పాఠశాలలుగా మార్చబడినవి

పోతే ఆంధ్రప్రాంతంలోగల ప్రాథమిక, జూనియర్ బేసిక్ పాఠశాలల సంఖ్య 19 087 ప్రథమ ప్రణాళిక కాలంలో ఆంధ్ర ప్రాంతంలో ప్రాథమిక విద్యావిషయాలలో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించబడింది చదువుకున్నవారిలో నిరుద్యోగులైనవారి సహాయార్థం అమలుపరచబడిన పథకం క్రింద 1929 పాఠశాలలు క్రొత్తగా ప్రారంభింపబడినవి ఇవికాక 1550 ప్రాథమిక పాఠశాలలుకూడా తెరుపబడినవి ద్వితీయ ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రాంతంలో 16 ప్రైమరీ పాఠశాలలు క్రొత్తగా ప్రారంభించాలని సంకల్పం ఈ సంవత్సరంలో క్రొత్తగా 4 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు, ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒక ట్రైనింగ్ పాఠశాల ప్రారంభించాలని సంకల్పించబడింది

ద్వితీయ ప్రణాళిక ప్రారంభ కాలంలో, 6 నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సుగలిగి విద్యాభ్యాసానికి యోగ్యులైన బాల బాలికల సంఖ్య 27,45,933 వీరిలో 15,04,176 మంది అంటే 54 8 శాతం మాత్రమే బడికి వెళ్ళి చదువుకుంటున్నారు ప్రణాళిక కాలములో యీవయఃపరిమితిగల విద్యార్థులలో బడికివెళ్ళేవారి సంఖ్య 15 శాతం పెంచాలని సంకల్పించబడింది అంటే అదనంగా 2,19 000 మంది బాలబాలికలకు విద్యాభ్యాస సౌకర్యం కల్పించబడుతుంది ఈ అదనపు విద్యార్థులకొరకు క్రొత్తగా 100 మామూలు ప్రాథమిక పాఠశాలలు, 200 బేసిక్ పాఠశాలలు 1957-58 లో ప్రారంభింపబడుతవి ఇవికాక యీ సంవత్సరంలో 600 ప్రాథమిక పాఠశాలలు బేసిక్ పద్ధతి పాఠశాలలుగా మార్చబడుతవి నలుగురు అదనపు జిల్లా విద్యాశాఖాధికారుల ఒకస్థూళ్ళ ఇన్స్పెక్టరు(స్త్రీ) ఒక ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు, విద్యాశాఖాధికారుల కార్యాలయంలో ఇద్దరు గెజిటెడు ఆఫీసర్లు అయిదుగురు అదనపు వ్యాయామ డైరెక్టర్లను నియమించాలని కూడా సంకల్పించబడింది విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో ఒక అదనపు సెక్షను, ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయంలో రెండు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని కూడా సంకల్పం విద్యా శాఖా డైరెక్టరు కార్యాలయంలో ఒక సాంఘిక విద్యా విభాగము ఏర్పాటు చేయబడుతుంది 42 జూనియర్ డిప్యూటీ ఇన్ స్పెక్టరు పదవులు సీనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టరు పదవులుగా మార్పు చేయబడుతవి జిల్లా విద్యా శాఖాధికారుల కార్యాలయాలలోనూ, బాలికా పాఠశాలల ఇన్స్పెక్టర్ల కార్యాలయాలలోనూ, అదనంగా 80 మంది గుమాస్తాలను నియమించాలని కూడా ఉద్దేశం

సెకండరీ విద్య

ఆంధ్ర ప్రాంతంలో 815 ఉన్నత పాఠశాలలు వున్నవి వీటిలో 82 ప్రభుత్వ యాజమాన్యం లోనూ, 519 స్థానిక సంస్థల యాజమాన్యంలోనూ, మిగిలిన 124 ఉన్నత పాఠశాలలు ప్రైవేటు సంస్థల నిర్వహణలోనూ నడుస్తున్నవి ప్రథమ ప్రణాళిక కాలములో 21 ఉన్నత పాఠశాలలు ప్రారంభింపబడినవి

ద్వితీయ ప్రణాళిక ప్రారంభ కాలంలో 11 నుండి 14 సంవత్సరాల మధ్యవయస్సు గలిగి విద్యాభ్యాసమునకు యోగ్యులైన విద్యార్థుల సంఖ్య రాష్ట్రం మొత్తంమీద 14 98 787 అని అంచనా ఇందులో 8 91,795 మంది మాత్రమే విద్యాభ్యాసం చేస్తున్నారు ప్రణాళిక చివరకాలానికి ఇంకా అదనంగా 80 950 మంది విద్యార్థులకు విద్యా సౌకర్యం కల్పించబడుతుంది ఈ సంవత్సరంలో క్రొత్తగా 19మాధ్యమిక పాఠశాలలు, 8 ఉన్నత పాఠశాలలు, 25 హైయర్ సెకండరీ పాఠశాలలు ప్రారంభించబడుతవి అదనంగా 466 సెక్షన్లుకూడా ప్రారంభించటం జరుగుతుంది అంతేకాక 40 హైయర్ ఎలిమెంటరీ పాఠశాలలు మాధ్యమిక పాఠశాలలుగా మార్చబడుతవి కూడా

తెలంగాణా ప్రాంతంలో 101 ఉన్నత పాఠశాలలు, 150 మాధ్యమిక పాఠశాలలు ఉన్నవి ఉన్నత పాఠశాలల్లో 58 మాత్రం ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడుతున్నవి మిగిలిన 43 ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ సహాయంతో ఇతరులవల్ల నడుపబడుతున్నవి

క్రొత్తగా 3 ఉన్నత పాఠశాలలు, సుమారు 25 మాధ్యమిక పాఠశాలలు ప్రారంభించటానికి అవకాశం కల్పించబడింది అంతేకాక ఇదివరకే 5వ తరగతి హైయర్ తరగతులు ప్రారంభించిన పాఠశాలల్లో వాటికంటే పైతరగతిని ప్రారంభించటానికి అనుమతించబడుతుంది

యూనివర్సిటీ విద్య

సెకండరీ విద్య పునర్నిర్మాణ పథకమునకనుసరించి యూనివర్సిటీ విద్యా విధానంలో కొన్నిమార్పులు చేయవలసిన అవసరం ఏర్పడింది యూనివర్సిటీలలో ప్రస్తుతం ఉన్న ఇంటర్మీడియేట్ కోర్సు రద్దు చేయాలనీ, మూడేండ్ల డిగ్రీ కోర్సు ప్రారంభించాలనీ సంకల్పించబడింది రాష్ట్రంలోని మూడు విశ్వ విద్యాలయాలలో ఉస్మానియా విశ్వ విద్యాలయం 1956-57 నుండి యీక్రొత్త కోర్సును ప్రారంభించింది ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలుకూడా అఖిల భారత విద్యా విధానము ననుసరించి తమ కోర్సులు సవరించుకోటానికి నిశ్చయించుకొని యీసంవత్సరం నుండి యీ క్రొత్త కోర్సును ప్రారంభించినవి

ఆంధ్ర ప్రాంతంలో సాధారణ విద్యా బోధనకు 82 కళాశాలలు వృత్తి విద్యాబోధనకు 8 కళాశాలలు, ప్రత్యేక విద్యలకై 15 కళాశాలలు వున్నవి ఆర్ట్సు, సైన్సు కళాశాలల అవసరాలన్నీ తీర్చటానికి ఆంధ్ర ప్రాంతంలోని ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలను అభివృద్ధి పరచటానికి ధనాభావం వల్ల అవసరమైన ఖర్చు కేటాయింపులు చేయటం సాధ్యం కాలేదు మూడు ప్రభుత్వ కళాశాలలు ప్రభుత్వ సహాయంతో నడిచే ఒక స్త్రీల కళాశాల గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలోని రెండు బి ఇడి సెక్షన్లు విజయనగరం మహారాజా కళాశాలలను అభివృద్ధి పరచటానికి ప్రస్తుతం సంకల్పించబడింది రాజమండ్రిలోని ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలో ఒక పరిశోధన కేంద్రం కూడా ప్రారంభించబడుతుంది

పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడులో ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ బేసిక్ ట్రైనింగ్ కళాశాల ప్రారంభించబడింది

తెలంగాణాప్రాంతంలో సాధారణ విద్యాబోధనకు 22 కళాశాలలువున్నవి వీటిలో 6 కళాశాలలు విశ్వ విద్యాలయము ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్నవి 10 కళాశాలలు కాన్‌స్టిట్యూయెంట్ కళాశాలలని వ్యవహరింపబడుతున్నవి మిగిలిన 6న్నూ అనుబంధకళాశాలలు తెలంగాణాలో ప్రభుత్వ ఉపాధ్యాయ ట్రైనింగ్ కళాశాల కూడా ఒకటి ఉన్నది

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుఅభివృద్ధి పోస్టు గ్రాడ్యుయేట్ బోధన, పరిశోధన కార్యక్రమాల అభివృద్ధి నిమిత్తం అవసరమైన కేటాయింపు చేయబడింది ఉస్మానియా చార్టర్ కు సవరణ

ఆంధ్ర ప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పురాతనమైనది ఇది ఒక చార్టరు క్రింద స్థాపించ బడింది యూనివర్సిటీ విద్యావిధానంలో క్రమానుగతంగా కలిగిన అభివృద్ధి, తద్వారా జరిగిన మార్పులవల్ల యీ చార్టరు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేదు దీని స్థానే శాసనమొకటి చేయటానికి ప్రభుత్వం నిశ్చయించింది

సాంకేతిక విద్య

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములో, పరిశ్రమల అభివృద్ధికి, సాంకేతిక విద్య, శిక్షణ సౌకర్యాలకూఅత్యధిక ప్రాధాన్యము ఇవ్వబడినది దీనిని పురస్కరించుకుని ప్రతి రాష్ట్రంలోనూ సాంకేతిక విద్యాభివృద్ధిని సమన్వయపూర్వకమైన విధానాలలో సాధించటానికి అనువైనసంస్థను రూపొందించుకోవలసిన అవశ్యకతను గురించి భారత ప్రభుత్వం స్పష్టంగా సూచించింది ఈ సమన్వయం సాధించటానికి దిగువ పేర్కొన్న చర్యలు అవసరం

1 సాంకేతిక విద్య, శిక్షణలకొరకు రాష్ట్ర స్థాయిలో ఒక బోర్డును స్థాపించుకొనుట 2 సాంకేతికవిద్యలకుప్రత్యేకంగాఒకడైరెక్టరేట్ నిర్మించుకొనుట

వీటి ననుసరించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సాంకేతిక విద్య, శిక్షణ వ్యవహారాల స్టేట్ బోర్డుఒకటిస్థాపించబడింది దీనికి విద్యాశాఖా మంత్రి అధ్యక్షుడు గానూ, సాంకేతిక విద్య, శిక్షణ శాఖాధికారి రెక్టరు సభ్యత్వంకలిగిన కార్యదర్శిగానూ వ్యవహరిస్తారు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా సాంకేతిక విద్య, శిక్షణ వ్యవహారాల శాఖకూడా స్థాపించ బడింది

ఇంజనీరింగ్ కళాశాలలు

మనరాష్ట్రంలోనాలుగుఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నవి వీటిలో ఒకటి ఆంధ్ర విశ్వవిద్యాలయం, రెండవది ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నవి మిగిలిన రెండు ప్రభుత్వ కళాశాలలు ఇప్పుడు యీరెండు కళాశాలలు సాంకేతిక విద్య, శిక్షణ శాఖాధికారి రెక్టరు ఆధ్వర్యంలోనికి వచ్చినవి కాకినాడ అనంతపురములలోని ఇంజనీరింగ్ కళాశాలలు రు 87 66 లక్షల ఖర్చుతో స్థాపించబడి, అభివృద్ధి చేయబడినవి సాంకేతిక సిబ్బంది అవసరాలను తీర్చడానికై వాల్తేరులో 1955-56 లో ఆంధ్ర విశ్వవిద్యాలయంఆధ్వర్యంలో క్రొత్తగా ఒక ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించబడింది ఈకళాశాలల్లో చేర్చుకోదగినవిద్యార్థులసంఖ్య 400 ఈ సంవత్సరంనుండి విద్యార్థుల సంఖ్య 570 వరకు పెంచబడింది

పాలిటెక్నిక్స్

ప్రస్తుతం మన రాష్ట్రంలో 6 పాలిటెక్నిక్ పాఠశాలలున్నవి ఈ సంవత్సరం తిరుపతిలో మరొక పాఠశాల ప్రారంభమౌతుంది గత సంవత్సరము యీ పాఠశాలలన్నింటిలో కలిసి 580 సీట్లు వున్నవి ఈసంవత్సరం సీట్లసంఖ్య 800 వరకు పెంచబడింది క్రొత్తగా తిరుపతిలో స్థాపించ బడనున్న పాఠశాలలో వుండే 100 సీట్లతో కలిసి మొత్తం రాష్ట్రంలో 900 సీట్లు వుంటవి ఇవి కాక, మహబూబ్‌నగర్ లో ప్రైవేటు మేనేజిమెంటు క్రింద ఒక పాలిటెక్నిక్ సంస్థ పనిచేస్తున్నది దీనికి ఇంకా సాంకేతిక విద్యల అఖిలభారత కౌన్సిల్ దక్షిణ ప్రాంతీయ శాఖవారి ఆమోదం లభించవలసి వున్నది హైదరాబాదులో మరొక పాలిటెక్నిక్ పాఠశాల ప్రారంభించ బడబోతున్నది

కొత్తగా 2 మైనింగ్ ఇన్‌స్టిట్యూట్లు

కొత్తగూడెములోను, గూడూరులోనూ యీసంవత్సరంరెండుమైనింగ్ ఇన్స్టిట్యూట్లు ప్రారంభించ బడినవి వీటిలో డిప్లొమా స్థాయివరకు విద్యాబోధన జరుగుతుంది ఒక్కొక్కదానిలో 40 మంది విద్యార్థులను చేర్చుకునే అవకాశం వున్నది ఈ యిన్స్టిట్యూట్ల నిర్వహణ కొరకై రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వసహకారం కూడా లభిస్తున్నది

సమైక్య ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షత

అల్లూరి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేసూచన

హైదరాబాద్, జులై 12

ఈనెల 14 వ తేదీ ఆదివారం గాంధీభవన్‌లో జరిగేఆంధ్రీ మరియు హైదరాబాద్ కాంగ్రెసు కమిటీల సమావేశంలోవిస్తృత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకై నూతనాధ్యక్షుడు ఎన్నుకోబడగలడు ఈస్థానానికి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోబడగలడని కాంగ్రెస్‌వర్గాలద్వారా తెలుస్తున్నది

శ్రీ అల్లూరి ఆంధ్రముఖ్యమంత్రి సంజీవరెడ్డికుడిభుజ అంటివాడు కాంగ్రెస్ సంస్థ మరియు పరిపాలనా విభాగములో సంపూర్ణ సామరస్య సుహృద్భావాలు ఉండటానికి ఈతని రాజనీతిజ్ఞతయే కారణం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఏర్పరచబడటం క్రొత్తవిశేషం కాగలదు ఈకమిటీ తెలంగాణా కాంగ్రెస్ వాదుల ప్రజల ప్రయోజనాల కాపాడుటయేకాక ఈప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషిజరపేలాచేయగలదు ఈప్రాంతీయ కమిటీ ఏర్పాటుకు అల్లూరి సుహృద్భావకంగూడా కలదు

ప్రస్తుత హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ఎన్ నరోత్తమరెడ్డిఉపాధ్యక్షులలోఒకరుగా ఎన్నుకోబడగలరు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి ఒక జనరల్ సెక్రెటరీ ఇద్దరు కార్యదర్శులు ఉంటారు ప్రధానకార్యదర్శి తెలంగాణ నుండి, మిగతా ఇద్దరు కార్యదర్శులు ఆంధ్ర నుండి ఎన్నుకోబడగలరు

(ఎ ఎస్ ఎస్)

పాఠ్యగ్రంథాలను జాతీయం చేయడం

ప్రస్తుతం పాఠ్యగ్రంథాల నిర్ణయంలోనూ వివిధసంస్థల మేనేజిమెంటులు పాఠ్యగ్రంథాలను నిర్ణయించుకొనడంలోనూ అనుసరించబడుతున్న విధానం గురించి ఫిర్యాదులు రావడానికి అవకాశం కలుగుతున్నది ఈ సంవత్సరం స్థానిక సంస్థల ఆధ్వర్యంలోగల ప్రాథమిక పాఠశాలలకు పాఠ్యగ్రంథాలను ప్రభుత్వమే నిర్ణయించింది ప్రభుత్వమే ప్రాథమిక పాఠశాలల పాఠ్య గ్రంథాలను ప్రకటించి, వాటిని ప్రాథమికతరగతులకు నిర్ణయించకూడదా అనేవిషయం గురించి, ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది సాధ్యమైతే యీ పద్ధతి పదవ తరగతి విద్యా సంవత్సరం నుండి అమలు జరుపబడుతుంది విద్యార్థులకు పాఠ్య గ్రంథాలు సరసమైన ధరలకు లభింప జేయటానికి, విద్యా స్థాయిలో ఏకత్వం సాధించటానికి యీ చర్య ఉద్దేశింప బడింది

క్రమేణా సెకండరీ పాఠశాలల్లో నిర్ణయింపబడే పాఠ్య గ్రంథాలను కూడా జాతీయం చేయాలని ప్రభుత్వ సంకల్పం కాని యీపని యీ సంవత్సరమే జరగాలంటే అది సాధ్యం కాదేమోనని అనిపిస్తున్నది

ప్రతి మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో ఒక హిందీ పండితుని నియామకం, పాఠశాలల గ్రంథాలయాలలో హిందీ గ్రంథాల ఏర్పాటు, హిందీలో బాలసాహిత్యం వయోజనులకు సాయంతరగతుల నిర్వహణకై హిందీ పండితులకు శిక్షణ మొదలైన వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ద్వితీయ ప్రణాళికలో నిర్దేశించబడింది

అందులకూ బధిరులకూ ఉద్దేశించబడిన పాఠశాలలు పునర్నిర్మించబడుతవి తెలివితేటలు సామర్థ్యాన్ని బట్టి తెలంగాణా ప్రాంతంలోని బీద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడానికి కూడా అవకాశం కల్పించబడింది

ద్వితీయ ప్రణాళిక చివరకు తెలంగాణా ప్రాంతంలోని వివిధ సాంకేతిక వృత్తి విద్యాసంస్థలలో చేర్చుకోదగిన విద్యార్థుల సంఖ్య 910 వరకు పెరుగుతుంది క్రీడా స్థలాలు లాంటి వినియోగపడటానికి స్థలాలను సేకరించడానికై రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు కూడా మంజూరు చేస్తున్నది

ఆంధ్ర ప్రాంతంలో మూడేండ్ల క్రమానుగత కార్యక్రమం రూపంలో 8 వ ఫారం వరకు ఉచిత విద్యా సౌకర్యం చేయాలని మొదట్లో చేసిన నిర్ణయానికి అనుగుణంగా కుల మత ఆదాయ వివక్ష లేకుండా అందరు విద్యార్థులు వయోజనులకు కూడా ప్రభుత్వం ఉచిత విద్యా సౌకర్యాలకు కొనసాగిస్తూనే వుంది

చర్చా వివరాలు

విద్యాశాఖకు రు 11,29 95 400, గనులు-పురాతత్వ పరిశోధనాశాఖలకు రు 6 59,800 ల 1957-58 సంవత్సరపు బడ్జెటు డిమాండ్లను విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రతిపాదించిన తరువాత శాసనసభలో జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు ఉపాధ్యాయుల పరిస్థితిని బాగుపర్చాలని కోరారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చర్చనుప్రారంభిస్తూ విశ్వవిద్యాలయ దశలో కూడా బోధనాభాషగా మాతృభాషనుప్రవేశపెట్టాలని కోరారు

శ్రీయుతులుకల్లూరు సుబ్బారావు టి హయగ్రీవాచారి, ఆంథోనిరెడ్డి ఎస్ నారాయణప్ప, సి వి రాజేశ్వరరావు, శ్రీ మతులు కనకరత్నమ్మ మాసూమా బేగం (కాం), బి శ్రీరామమూర్తి, రత్నసభాపతి(సో) సి హెచ్ రాజేశ్వరరావు లక్ష్మారెడ్డి(కమ్యూ) రంగనాథ ముదలియార్ (నేషనలిస్టు), నేడు ప్రసంగించారు

విద్యామంత్రి రేపు కోతీర్మానాలపై జరిగిన చర్చకు సమాధానం చెబుతారు

బక్షీ ఎన్నిక

నేషనల్ కాన్ఫరెన్స్‌పార్టీ నాయకునిగా

శ్రీనగర్ జులై 12

కాశ్మీర్ శాసనసభలోని 68 సభ్యులుగల జాతీయ మహాసభ పార్టీనాయకునిగా నేటిఉదయం ఏకగ్రీవంగా బక్షీగులామ్‌అహ్మద్ ఎన్నుకోబడినారు ఈతని ఎన్నిక వినగానే వేలాది ప్రజలు ఈతని మిత్రులు అభినందనలు తెలిపారు

బ్రిటన్-ఈజిప్టు సంబంధాలు

త్వరలో పూర్వస్థితికి రాగలవని శ్రీ నెహ్రూ

సూడాన్ పర్యటనను ప్రారంభించారు

కైరో జులై 12

భారత ప్రధాని నెహ్రూ ఇక్కడ ఈజిప్టు ప్రెసిడెంట్ నాసర్‌తోచర్చల్ని ముగించుకొని సూడాన్ పర్యటనకై ఖార్టూంకు విమానంలో బయలుదేరి ముందు విలేఖరుల సమావేశములో ముచ్చటిస్తూ ప్రపంచ పరిస్థితి ఏమైనా ఇండియా సైనిక కూటములలో చేరదన్నారు

తాను నాసర్‌తో ఈజిప్టు - బ్రిటన్ సంబంధాల్ని గురించి చర్చించానని అవి క్రమంగా బాగుపడి పూర్వస్థితికి రాగలవని ఆశిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు నిన్న రోజంతా నాసర్‌తో చర్చలు జరిపానని ప్రపంచ పరిస్థితి సమీక్షించబడిందనీ, ముఖ్యంగాపశ్చిమ ఆసియా సమస్యలు పరిశీలించబడినవనీ శ్రీ నెహ్రూ అన్నారు

ఇతర దేశాల అంతర్గత పరిస్థితులపై వ్యాఖ్యానించడం ప్రమాదకరమని తెలుసూ గత్యంతరంలో యిట్టిగర్హ మార్పులు రప్పించేగాక ప్రసంగానికి కూడ ప్రయోజనకరమనీ దీనివలన రష్యా అంతర్గత వ్యవహారాలు బాగుపడటమేగాక అంతర్జాతీయ వ్యవహారాలలో రష్యా అభివృద్ధి కనబడుతుందనీ అన్నారు ప్రపంచ ఉద్రిక్తత తగ్గడానికికూడ అది తోడ్పడుతాయి

శ్రీ నెహ్రూ రేపు ఖార్టూంనుండి తిరిగి కైరోకువచ్చి నాసర్‌తో మళ్ళీ చర్చల్ని జరిపి ఆదివారం ఇండియాకు బయలుదేరి వెడుతారు

జీతం కోత

మనిలాలో నెలకొల్పే అణుశక్తి కేంద్రం

ఆసియా రాజ్యాల చర్చలు ప్రారంభం

వాషింగ్టన్, జులై 12

ఆసియా, అణుశక్తి కేంద్రానికి సంబంధించిన కార్యాచరణ బృందం వాషింగ్టన్‌లో మనిలాలో నెలకొల్పే అణుకేంద్రాన్నిగూర్చి ప్రాథమిక చర్చలు ప్రారంభించింది ఇందులో ఇండియా, సింహళం, పాకిస్తాన సహా 16 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు అణుశక్తి శాంతియుత ప్రయోజనాలను పరస్పరం తెల్పుకోటం, వీరి కార్యక్రమంలో ముఖ్యాంశాలు

ఆగాఖాన్ మృతికి కరాచీలో సంతాపం

మార్కెట్లు ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

కరాచీ, జులై 12

ఆగాఖాన్ మరణానికి సంతాపసూచకంగా నేడు కరాచీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు, మార్కెట్లు, వార్తాపత్రికా కార్యాలయాలు మూసివేయబడినాయి

ఒక శకం అంతమైంది ఒక మహాత్ముడు పోయాడు అనే శీర్షికలతో వార్తాపత్రికలన్నీ నల్లబార్డరుతో ఇస్మాయిలీ తెగవారికి ముస్లిం ప్రపంచానికి ఆగాఖాన్ చేసిన సేవను కొనియాడుతూ సంపాదకీయ వ్యాసాలు వ్రాశాయి అన్ని ప్రభుత్వ భవనాలపైన పాక్ పతాకం అవనతం చేయబడినది ఆగాఖాన్ అనుయాయులు ఆతని పేరుపై కరాచీలోగల పార్కులో ప్రార్థనలు చేశారు.

సెంట్రల్ రైల్వే

వేలం పాట నోటీసు

1890 సం॥ యొక్క ఇండియన్ రైల్వేస్ అక్టు IX యొక్క 55 అండ్ 56 సెక్షన్లప్రకారం, సిసి గుడ్సు, బాలీ గోనెసంచులు పెయింట్లు ఇత్తడి సామానులు, ఇంకా ఇతర వస్తువులు మొదలైనవి పుస్తకములలో చేర్చబడకుండా అధికముగా ఉన్నగుడ్సు మరియు పార్సిళ్లను, సికింద్రాబాద్ రైల్వేస్టేషనులో అన్‌కనెక్టెడ్ గుడ్సు అండ్ పార్సెల్స్ కార్యాలయమువద్ద ఆదివారము (28-7-1957) ఉ॥ 10-0 గంటల నుండి వేలం వేయబడును

పైకము చెల్లించువిధానము - స్థలమునందు నగదు చెల్లించవలెను సరియైన మొత్తము మాత్రమే చెల్లించవలెను పెద్ద డినామినేషన్ నోట్లు అంగీకరింపబడవు

రైల్వే అధికారవర్గమువారు వేలమునకు ఉంచబడిన వస్తువుల యొక్క సరియైన వివరములు, రకము, మరియు సంఖ్యకు ఏమాత్రము జుమ్మేదారి వహించరు, మరియు వేలమునకు ఉంచబడిన వస్తువులలో దేనినైనను, వేలంవేయకుండా ఆపివేయు అధికారము వారికి గలదు

ఈ సందర్భములో పూర్తి వివరములు క్లర్క్-ఇన్-చార్జి అన్‌కనెక్టెడ్‌గుడ్సు అండ్ పార్సెల్స్ ఆఫీసు సికింద్రాబాదు వారి నుండి గాని, లేక స్టైయిమ్స్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే మెట్టుగూడ, సికింద్రాబాదు వారి కార్యాలయమునుండి గాని పొందవచ్చును

వస్తువులు 1957 సం॥ జులై 27 వ తేదీన ఉ॥ 11-0 గం॥ నుండి సా॥ 5-0 గం॥ వరకు తనిఖీచేయవచ్చును

వి గణేశ్ రావు,
స్టైయిమ్స్ సూపరింటెండెంట్
సికింద్రాబాదు
తే॥ 8-7-1957

హ బ్ డ బ్

పిల్లల సర్వరోగ నివారిణి సీసా, 0-6-0 వాడు పద్ధతి సీసాతో పంపబడును

అన్ని మందుల షాపులలోను దొరుకును

దేశీ దవాఖాన
ఫోన్ 4984
మోజంజాహీ మార్కెట్
హైదరాబాద్-1

హేవళంబి సం॥ ఆషాఢ బ॥ పాడ్యమి
ఉ 5-50 ఉపా ఉ 7-39
ప వ 12-4 మొ॥ 1-50 వరకు
(అహోన్యశయనవ్రతం)
1957 జులై 13 శనివారము
శాలివాహనశకం తేది (22 4-1879)

తత్వం ముఖ్యం

నేడు మనం ఖాదీని ఉత్పత్తి చేయుచున్నాము జమా ఖర్చులు క్రమంగా పుంచుతున్నాము దయతో వర్తిస్తున్నాము ఇంత జేసిగూడా ప్రజలు ఖాదీని యెక్కువగా కొనకుంటే మనమేమని అలోచిస్తాము? ఖర్చునుతగ్గించి, చౌకగాజేసి, బట్టను యెక్కువగా అమ్మించవలెనని యోచనచేస్తాము ఇది కూడ ఒకమాటే గాని అసలు విషయ మేమనగా ఖాదీ తత్వ ప్రభావం దేశం మీద యెక్కువగా పడవలెను. స్వతంత్రంగా ఖాదీకి ఒకయోగ్యతకలుగవలెను

—వినోబా

గోలకొండ పత్రిక
పోస్టు నెం. 3280
1957 జులై 13
శనివారము

దక్షిణ ధాన్యాగారము

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము అపారమైన ప్రకృతి సంపదకు ఆలవాలము. పాడి పంటలకు నిలయము అరణ్యాలు, ఖనిజాలు మొదలైన ప్రకృతిసంపద యీ రాష్ట్రమున సమృద్ధిగా కలదు ఇందుకుతోడు కృష్ణా, గోదావరి నదులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పెన్నిధులుగా నున్నవి తత్ఫలితముగా యీ రాష్ట్రము సుజలము, సుఫలము, సస్యశ్యామలములై అలరారుచున్నది కావుననే ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ధాన్యాగారముగా విలసిల్లుచున్నది ఈ ధాన్యాగారము సక్రమముగా అభివృద్ధిచేసి, సరిగా ఉపయోగించుకొనవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమీద కలదు.

భారత ప్రభుత్వము దక్షిణ దేశములోని మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్ర రాష్ట్రాలతో ఒక బియ్యపు మండలమును ఏర్పాటు గావించినది ఈనాడు బియ్యము కొరతను నివారించు ఉద్దేశముతో భారత ప్రభుత్వము యీ నిర్ణయము గావించినది ఈ నాలుగు రాష్ట్రాలలో బియ్యము రవాణా స్వేచ్ఛగా జరుగవచ్చుననియు, యీ మండలమునుండి వెలుపలకు యెగుమతి దిగుమతులు మాత్రము పరిమితము చేయబడగలవనియు యీ నిర్ణయము ప్రకారము ఆదేశించబడినది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో అరులకలటన్నుల ధాన్యము మిగులుండగలదనియు, యిందులో నాలుగులక్షలటన్నుల ధాన్యము యీ మండలములోని కడమ మూడు రాష్ట్రాల లోటును భర్తీ చేయుటకు ఉపయుక్తము కాగలదనియు, ఆ పైన మిగిలిన రెండు లక్షల టన్నుల ధాన్యమును బొంబాయి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సరిపోటాల ప్రకారము ఎగుమతిచేయుటకు భారత ప్రభుత్వము నిర్ణయించినది. ఇందువలన దక్షిణములోని మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాల లోటును ఆంధ్రప్రదేశ్ భర్తీ చేయుటయేగాక బొంబాయి, పశ్చిమ బెంగాల్ లకు గూడ ధాన్యము సరఫరా చేయగలిగిన స్థితిలో నున్నదన్నమాట.

ఈ విధముగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము దక్షిణ భారతానికేగాక సకలభారతానికి ధాన్యాగారముగా నుండగలిగిన స్థితిలో నున్నది ఇటువంటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పంటల అధిక ఉత్పత్తిని గూర్చి ప్రభుత్వము యెక్కువ శ్రద్ధ తీసికొని రైతులకు విత్తనాలు, తాత్కాలిక ఋణాలు, ఎరువులు మొదలైన వాని రూపమున తగిన సహాయము గావించినచో ఆంధ్ర ప్రదేశ్‌లోని పంటయింకను అభివృద్ధి గల అవకాశాలు ఉన్నవి చెరువులు, కుంటలు, బావులు మొదలైన చిన్న నీటివనరుల అభివృద్ధినిగూర్చి ప్రభుత్వము తగినశ్రద్ధ తీసుకొనినచో విశేషించి తెలంగాణమున రైతుకు ఎంతయో సౌకర్యము కలిగి, ధాన్యోత్పత్తిలో గమనించదగిన అభివృద్ధి జరుగుటకు చాల మంచి అవకాశాలుకలవు కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రైతుయొక్క అవసరాలను గమనించి, వానిని దీర్చుటకై తగిన యేర్పాటు గావించుట మిక్కిలి అవసరము. ఇది సమస్త భారత ఆహార అవసరాలదృష్ట్యాకూడ చాల ఆవశ్యకమైన కార్యము

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు రెండు రోజులక్రింద శాసనసభలో తమ డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానముయిచ్చుచు రైతుకు ఎరువులు, పంపుసెట్లు, బుల్‌డోజర్లు మొదలైనవి సరఫరాచేసినచో దేశముయొక్క మొత్తము లోటును తీర్చగలిగిన పరిస్థితి ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోనే యేర్పడగలదని తెలిపినారు విదేశాలనుండి దిగుమతి చేసుకొనుచున్న ధాన్యాల సబ్సిడీకి చాలడబ్బు ఖర్చు అగుచున్నదనియు, యీడబ్బును దేశములోని రైతు అవసరాలను తీర్చుటకు ఉపయోగించిన బాగుండగలదనియు వ్యవసాయ మంత్రిగారు సూచించియున్నారు రాష్ట్రములో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పవలసిన అవసరముకలదనియు, లక్షన్నర టన్నుల అమ్మోనియంసల్ఫేటు ప్రస్తుతము ఆంధ్ర ప్రదేశ్ ఒక్కటే వాడుకొనుచున్నదనియు యీ సందర్భమున ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు వివరించియున్నారు కేంద్ర ప్రభుత్వము యీ సంగతులను గమనించి, దక్షిణ ధాన్యాగారమైన ఆంధ్రప్రదేశ్‌లో ఒక మంచి ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పి, రైతుకు కావలసిన యితర అవసరాలను తీర్చుటకు తగిన యేర్పాటు గావించి, అధిక ఆహారోత్పత్తికృషికి దోహదము గావించగలదని ఆశించుచున్నాము

200 మంది భారతీయ ఇంజనీర్లకు శిక్షణ

ఫోర్డు ధర్మసంస్థ విరాళం

న్యూయార్కు, జులై 12

ఫోర్డు ధర్మసంస్థ జూన్ 30 లో అంతమయిన ఆర్థిక త్రైమాసంలో మంజూరుచేసిన మూడు పెద్దపెద్ద విరాళాలలోనూ ఒకటి ఇండియా ఇంజనీర్లు 200 మందికి అమెరికా ఉక్కుపరిశ్రమ ఉత్పత్తియాజమాన్య పద్ధతులలో శిక్షణ గరపటానికై భారతప్రభుత్వానికి ముడుతుంది

ఒక్కొక్కటి 1,500,000 డాలర్లు ఉండే ఈ మూడు విరాళాలు ఈ మూడు మాసాలలో ఆ సంస్థ గావించిన మొత్తం 15 080,670 డాలర్ల విరాళంలో భాగమని ఆ సంస్థ ఈ వారాంతాన చేసిన ప్రకటనలో తెలిపింది. మిగతా రెండు విరాళాలలో ఒకటి అంతర్జాతీయ భూ భౌతిక సంవత్సర పరిశోధన, విద్యా కార్యక్రమాలకు గాను జాతీయ విజ్ఞానశాస్త్ర సంస్థకూ, మరొకటి బీరూట్‌లోని అమెరికన్ విశ్వవిద్యాలయానికి ఇచ్చారు-

ఈ సంస్థనుండి ఇట్లా పెద్దపెద్ద విరాళాలను పొందిన వాటిలో 1,017,000 డాలర్లు పాకిస్తాన్ గ్రామీణ అభివృద్ధి పథకానికి కృషికిగాను



అంతర్జాతీయ భూగోళిక సంవత్సర కాలంలో పరిశోధనలకు అమెరికా శాస్త్రజ్ఞులు అంటార్కిటాలోని మంచుతెర కిందగల ఈ చిత్రంలోని భవనాన్ని ఉపయోగిస్తారు.

ఒరిస్సాలోని మాజీ సంస్థానాధీశులు

కుటుంబసభ్యుల అలవెన్సుల ఆపివేయుటకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

భువనేశ్వరం, జులై 12

ప్రభుత్వం శాసనసభకు బాధ్యత వహించేది కనుక పూర్వ సంస్థానాధీశులకు ప్రీవీపర్సుల ఇచ్చుటకు ఆపివేయుటకై రాజ్యాంగం సవరించబడాలని శాసనసభ తెలిబుచ్చిన అభిప్రాయాన్ని కేంద్రానికి తెలుపగలదని ఒరిస్సాముఖ్యమంత్రి హరేకృష్ణ మహాతాబ్ తెలిపారు

ఒరిస్సా వ్యవసాయ ఆదాయపు పన్ను సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి మహాతాబ్ మాజీ సంస్థానాధీశులకుటుంబ సభ్యులకు అలవెన్సుల ఇవ్వడాన్ని ప్రభుత్వం ఆపివేయ నిర్ణయించినదని పేర్కొంటారు ఈ సవరణబిల్లుపై జరిగిన చర్చలో పాలుగొంది సభ్యులు మాజీ సంస్థానాధీశులకిచ్చే భరణాలు ఆపివేయాలని కోరారు ప్రభుత్వం పూర్వసంస్థానాధీశుల కుటుంబసభ్యులకు అలవెన్సుల ఇవ్వడాన్ని ఆపివేయుటకు రాజ్యాంగ సవరణ ఏ పార్టీ తెత్తడివల్ల కాదని ప్రజాభిప్రాయాన్ని గమనించేకని ఇది ఒక రాజకీయ నిర్ణయమని వివరించారు

మద్రాస్‌లో పండిత్ పంత్

హైకోర్టు అసెంబ్లీల సందర్శన

మద్రాసు, జులై 12

కేంద్ర హోంమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ మద్రాసు హైకోర్టును సందర్శించి అందలి బెంచ్‌లను, జడ్జీల కోర్టులను తనిఖీ చేశారు హైకోర్టు పరిపాలనను గూర్చి జస్టిస్ కోను, ఇతర జడ్జీలతోను చర్చించారు తర్వాతమద్రాసు శాసనసభకు వెళ్ళి 15 నిమిషాలపాటు సభాకార్యక్రమాల తిలకించారు పండిత్ పంత్ శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు పదవియం చేయబడ్డారు

నెలకొల్పే అకాడమీలకు, రాష్ట్రంలో పాలిటెక్నిక్ సంస్థ స్థాపనార్థం 450,000 డాలర్లు ఈ రెండు మొత్తాలు పాకిస్తాన్‌కు లభించినవి.

భారతదేశానికి ఇచ్చే విరాళం విషయం పోయిన ఏప్రిల్ 21వ తేదీన ప్రకటించారు ఈ 200 మంది భారతీయ ఇంజనీర్లకు ఇచ్చే శిక్షణ కార్యక్రమం వచ్చే సెప్టెంబరు నెలలో ప్రారంభమై ఒక సంవత్సరం పాటు సాగుతుంది అమెరికాలోని ఎనిమిది అతిపెద్ద ఉక్కుకంపెనీలు ఈ శిక్షణ ఇస్తవి కాగా దీనికి సంబంధించిన విద్యా శిక్షణ విషయంలో ఆయా కంపెనీల సమీపంలో ఉండే సాంకేతిక సంస్థలు సహకరిస్తవి

ఈ శిక్షణ పొందే వారి నివాస ఖర్చులను వారు విద్యా శిక్షణకుగాను ఆ సంస్థలకు చెల్లించవలసిన రుసుమును ఫోర్డు ధర్మసంస్థ భరిస్తుంది కాగా ఉక్కుకంపెనీలు తాము ఇచ్చే శిక్షణకు అయ్యేఖర్చులను అవే భరిస్తవి- పోతే ఇండియా ప్రభుత్వం ఈ శిక్షణ పొందేవారికి అంతర్జాతీయ ప్రయాణ భత్యాలను, వారికి ఇండియాలోఇచ్చే ప్రాథమిక శిక్షణకు అయ్యేఖర్చులను భరిస్తుంది

సైకిళ్లు, రిక్షాలు

హైదరాబాదు, జులై 12

హైదరాబాదు నగరంలో 9136 టాక్సీరిక్షాలు, 439 ప్రైవేటు రిక్షాలు ఉన్నాయి రిక్షా లైసెన్సులవల్ల మున్సిపాలిటీకి 1956 57 లో రు 14-378 36 పైసల ఆదాయం వచ్చినది ఈ కాలంలో రిక్షాలోలే వారికిచ్చు లైసెన్సుల వచ్చిన ఆదాయం రు 35915 53 హైద్రాబాదు నగరంలో ప్రైవేటు సైకిళ్ళు 45748 టాక్సీ సైకిళ్ళు 10854 ప్రభుత్వ సైకిళ్ళు 1687 సైకిళ్ళనుండి వసూలు చేయబడిన లైసెన్సుఫీజు రు 130855 65 నికింద్రాబాదులో ప్రైవేటు సైకిళ్ళు 12471 టాక్సీసైకిళ్ళు 2629 ప్రైవేటు సైకిళ్ళకు ఇచ్చిన లైసెన్సులవల్ల రు 27016 75 టాక్సీ సైకిళ్ల సైన్సుల పైన రు 11008 94

హైద్రాబాదులో మొత్తం వీరి లైసెన్సులపై వచ్చు ఆదాయం రు 312194-54 నికింద్రాబాదులో రు 41415 68

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

జంట నగరాలలో సైకిళ్లు, సైకిల్ రిక్షాల సంఖ్య

లైసెన్సులపై మునిసిపాలిటీలకు ఏటా రు. 3 స్నర లక్షల ఆదాయం

హైదరాబాదు, జులై 12

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో 10 వేల సైకిల్ రిక్షాలు 6 వేల సైకిల్సు రిజిస్టరు చేయబడినవి రిక్షాలు, సైకిలులకిచ్చే లైసెన్సుల ద్వారా ఉభయ మునిసిపాలిటీలకు ఏటా రు 3౬0 వేల ఆదాయం వస్తున్నది

స్థానిక స్వపరిపాలనా మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి గారు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎస్ నారాయణప్ప వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ పై వివరాల తెల్లడించారు

1956 డిసెంబర్ 31 లో అంతమయిన సంవత్సరంలో రాష్ట్రంలో 861 వ్యభిచారపు కేసులు పట్టుబడినవని, వీనిలో 814 కేసులు విచారింపబడినవని సాంఘిక సంక్షేమ మంత్రి డి. సంజీవయ్య ఎస్ వేణుయ్య వేసిన ప్రశ్నకు జవాబిచ్చారు

హరిజన హాస్టలు మేనేజరు అందలి విద్యార్థుల పట్ల సరియైనంగా వ్యవహరించడం లేదని దానిపై ఆతని మీద సాంఘిక సంక్షేమ డైరెక్టరు తగుచర్య తీసుకొన్నారని ఇదే సభ్యునికి సాంఘిక సంక్షేమ మంత్రి తెలిపారు

సబ్సిడీ పొందుతున్న హరిజన హాస్టళ్ళ మేనేజింగ్ కమిటీల చైర్మెన్‌లుగా ఆ ప్రాంతాల తహసిల్దారుల నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసినదని ఎమ్ రాజారామ్ మంత్రి డి సంజీవయ్య వివరం చేశారు రాష్ట్రపు అన్ని తాలూకా కేంద్రాలలో ఏర్పరచబడు హరిజన హాస్టళ్ళ ప్రభుత్వం నిర్వహించ దలుస్తుందా? అన్న పి గున్నయ్య ప్రశ్నకు లేదని మంత్రి జవాబిచ్చారు

ప్లానింగు మంత్రి వి బి రాజు ఎమ్. నాగిరెడ్డికి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌పై ఒకపుస్తకాన్ని ప్రచురించినదని, అది అసెంబ్లీ సభ్యులందరికి అందచేయబడినదని సూచించారు

1956 సెప్టెంబరు 17వ తేదీన శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని వ్యవసాయ ప్రదర్శకుని ఆఫీసులోని కాష్ బాక్సును ఎవరో పగులగొట్టి అందలి 18 వందల రూపాయలు అపహరించారని జగన్నాథం వేసిన ప్రశ్నకు వ్యవసాయ మంత్రి పి తిమ్మారెడ్డి తెలిపారు ఈదొంగతనం ఎవరుచేసినదీ పట్టుబడే స్థితిలో లేదని పోలీసులు తెలిపారు ఈకేసు డిపార్టుమెంటల్‌గా పరిశీలింపబడుతున్నది ఈ నష్టానికి బాధ్యులయిన వారిపై శిక్షణచర్య తీసుకొనబడగలదు అని మంత్రి వివరించారు

మహమ్మద్ తహసీల్ వేసిన ప్రశ్నకు వ్యవసాయమంత్రి జవాబిస్తూ విద్యామంత్రి ఎస్ బి పి పట్టాభిరామారావు ఎజన్సీ ప్రాంతపు విద్యార్థులకు టెక్నికల్ కళాశాలలలో కొన్ని సీట్లు రిజర్వు చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదన్నారు

సహకార శాఖమంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ పి గున్నయ్యకు పార్వతీపురంలో సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫీసు పెట్టబడిన తర్వాత శ్రీకాకుళం జిల్లాలోని అనేక గ్రామాలలో క్రొత్తగా ఇరువది సహకార సంఘాలు స్థాపించబడినాయని చెప్పారు

మునిసిపాలిటీలవలె గ్రామపంచాయతీల పరిపాలనా నివేదికను ప్రత్యేకంగా ప్రచురింపగలదా అని వి గోపాలకృష్ణయ్య వేసిన ప్రశ్నకు స్థానిక స్వపరిపాలనా మంత్రి లేదని జవాబిచ్చారు-

కమ్యూనికేషన్సు మంత్రి ఎమ్ నరసింగరావుగారు ఎస్- కాసిరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానంగా గుండలకమ్మ నదిపై ఈ రుతువులోనే నదీలోయలో సాధారణ బ్రిడ్జి నిర్మింపబడగలదని జవాబిచ్చారు- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లా దోనకొండకు చిన్నరిక్షట్ల నుండి రోడ్డుపొయబడగలదని దీనిపైబస్సులు నడిపించుటకు అనుమతివ్వబడగలదని జి ఎల్లమందారెడ్డి వేసిన ప్రశ్నకు ఈ మంత్రే జవాబిచ్చారు

ఎస్. నారాయణప్ప వేసిన ప్రశ్నకు వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డి సమాధానమిస్తూ క్రొత్త ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థకై ప్రారంభింపబడిన ఎరువుల

లేఖావళి

పల్లెటూళ్ళలో విద్యా పరిస్థితి

ఆర్యా!

నేడు సాధారణముగా కొన్ని పల్లెటూళ్ళలో ఏకోపాధ్యాయ పాఠశాలలు మాత్రమే కలవు కొన్ని గ్రామాలలో పాఠశాలలేలేవు ఏకోపాధ్యాయ పాఠశాలగల యూరిలో గూడ విద్యాపరిస్థితి అసంతృప్తికరముగానున్నది దీనికి కారణములనేకములు ఇట్టి పాఠశాలల్లో తగినఉపాధ్యాయులులేకనో ఉన్న ఉపాధ్యాయులు సరియైన మార్గమున విద్యాబోధన చేయకనో, విద్య క్షీణించుచున్నది కొందరు ఉపాధ్యాయులు బోధించ సమర్థులైనను పల్లెటూరిలో ఒక్కటేయగుటచేత "స్వయంరాజా స్వయంమంత్రి" అన్నట్లు అశ్రద్ధచే మెలగుదురు. దానికి గ్రామస్థులైనను తగుశ్రద్ధతీసికొనరు. కొందరుపాధ్యాయులు ఏదో మెట్రిక్యులేషన్ పాస్యైనను తగుశిక్షణలేక విద్యార్థులకు తగు రీతులలో బోధించుట కనర్హులు. కొందరు వారి స్వంతయూరికి సమీపమున గల యూరిలో ఉపాధ్యాయులుగా నున్నచో వారు ప్రతిదినం ఉదయం 10 లేక 11 గంటలకు వారి స్వంత యూరినుండి పాఠశాలలకుచేరి తిరిగి 3 లేక 4 గంటలకు వెడలిపోవుదురు కనుక వారు సర్వదా 4 లేక 5 గంటలు మాత్రమే అ 4, 5 గంటలలో వారు విద్యార్థులకేమి నర్పుదురో ఆ భగవంతునికే తెలియును అట్లువారు ప్రతిదినము ఇంటికి పాఠశాలకు తిరుగుటచే విద్యార్థులకును వారికిని తరచుగా సంబంధముగాని అనురాగముగాని కుదురనేరదు ఇక శనివారమైనచో ఇష్టాగోష్ఠిగా పాఠశాలకు పోయిన పోవుదురు లేకున్నచో లేదు శనివారం ఉదయం 10 గంటలకు పోయి తిరిగి ఇంటిగంటకే గ్రామాలనుండి వెడలిపోవుట అనువలసి వచ్చును వీరికి మహమ్మదీయ ఉపాధ్యాయుల నాశ్రయించి పల్లెటూరి పాఠశాలలో నుంచిన వారికి తెలుగు సరిగారాక విభక్తులనుగాని లేక ఏకవచన బహువచనములగాని పొట్టిగా పరు అందులోను కొందరు శిక్షణ పొందక అనుభవములేనివారై యుండుటచే పల్లెటూరు తెలుగు బాలబాలికలకు ఏదో బోధించినను ఉపాధ్యాయిని భాష విద్యార్థులకును, విద్యార్థుల భాష ఉపాధ్యాయునికి అర్థముగాదు ఇట్టి పరిస్థితులలో విద్యార్థులకత్తను విద్య లభించుట అసంభవము కావున ప్రభుత్వమువారు యేయే ప్రదేశములలో యెటువంటి ఉపాధ్యాయుల నియమించవలెనో విచారించి ఆయాప్రదేశములకనువగు హిందూ ముస్లిము ఉపాధ్యాయులను నియమించవలెను ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్ చేసినను పై విషయమును దృష్టియందుంచుకొనవలెను

చిన్న విద్యార్థులకు బోధించుటకు మంచి సమర్థనీయులయిన అనుభవముగల శిక్షణపొందిన ఉపాధ్యాయులే అవసరము గోడకు పునాది దృఢముగానున్న యెడల చాలా కాలమువరకు నిలుచునట్లు చిన్న విద్యార్థులకు దృఢపరచు విద్యాపునాది వేసినచో బాగుండును అటు చేయుటకు పెద్ద విద్యార్థులకంటె చిన్న విద్యార్థులకు నేర్పు ఉపాధ్యాయుడే అనుభవజ్ఞుడుగా నుండవలెను నేటి పాపలే రేపటి పౌరులు కనుక మన చిన్న బాలబాలికలకత్తను మన వారి నుపగు విద్యాపరిస్థితులను

(3 వ పేజీ చూడుడు)

పరిదర్శన స్కీము ఒకటి కలదని ఈ స్కీముకు అనుసరించి రైతులు తమ పొలములలో ప్రదర్శనాత్మక ప్రయోగాలు చేయుటకు వారికి ఉచితముగా ఎరువులు మంచబడగలవని పత్రికలవలన ఈ సంస్థ ఈస్కీము కింద ఇచ్చే ఎరువులబట్టి ఎక్కువ మంది రైతులకు ఎరువులు యివ్వగలిగేది లేదని ఆధారపడి ఉండగలదని విచారించారు. ఎస్ నారాయణప్ప బీద రైతులకు ఉచితంగా ఎరువులు మంచకము చేసే ప్రభుత్వ స్కీము వీరైనా కలదా? అని ప్రశ్నించారు

పాకిస్తాన్‌కు బాంబులు ఇవ్వ యు.ఎస్. తిరస్కృతి

మూడు మిలియన్ టన్నుల గోధుమ రాబట్టుటలో గూడా సుహ్రావర్దీ వైఫల్యం

వాషింగ్టన్, జులై 12

పాకిస్తాన్ కోరుతున్న బాంబులనుకాక దానికి ఇతర సైనిక సామగ్రిని అధికంగా సరఫరా చేయుటకు యునైటెడ్ స్టేట్స్ అంగీకరించినదని, బాంబుల సరఫరా కోర్కెను తృణీకరించినదని తెలుస్తున్నది

పాకిస్తాన్‌కు బాంబుల సరఫరా చేయడంవల్ల భారతదేశంపై దాని ప్రభావం విరుద్ధంగా పడగలదని అమెరికన్‌వర్గాలు భావిస్తున్నాయట

ప్రస్తుతం ఇక్కడ అధికార పర్యటనలోఉన్న పాక్ ప్రధాని సుహ్రావర్దీ పాకిస్తానుకు అమెరికాను డి మూడుకోట్ల మిలియన్ టన్నుల గోధుమల పొందటంలో గూడా విఫలుడయినారు యునైటెడ్‌స్టేట్స్ పాక్ ప్రధానియొక్క ఈ కోర్కెనుగూడా మన్నించే స్థితిలో లేదు

అఫ్ఘాన్ ప్రధాని రాజును చంపకుట్ర

ప్యారిస్, జులై 12

అఫ్ఘనిస్థాను రాజు జహీర్ షాను, ప్రధాని దావూద్ ఖానును చంపడానికి పన్నిన కుట్ర కాబూల్‌లో నేడు బైలుదీ అయినదని నవచైనా వార్తా సంస్థ తెలుపుచున్నది

శ్రీ మహాకాళి మాతేశ్వరి జాతర

హైదరాబాద్, జులై 12

స్వస్తిశ్రీ హేవళంబినామ సం॥ ఆషాఢ బ॥ 1 శుక్రవారము 12 జులై మొదలుకొని ఆషాఢ బ॥ 11 సోమవారం 22 జులై 1957 వరకు లాల్ దర్వాజా వద్దగల మహాకాళి మాతేశ్వరి జాతర జరుగగలదు

ఈ సందర్భములో వివిధ ఆటలపోటీలు కూడ ఏర్పాటు చేయనైనవి. గెలిచిన వారికి బహుమతులివ్వబడును. సాంస్కృతిక కార్యక్రమము కూడ ఏర్పాటు చేయనైనది

ప్రతిదినము భజనలు, హరికథలు, రాత్రి గం॥ 9 నుండి జరుగును

